భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# Today’s horoscopes: నేటి రాశిఫలాలు




**భారత్ సమాచార్, హైదరాబాద్:** నేటి రాశిఫలాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**మేషం:**
చేపట్టిన పనులలో జాప్యం కలుగుతుంది. ఇంటాబయటా సమస్యలు అధికమవుతాయి. ధన సంబంధ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపారంలో జీవితభాగస్వామి సలహా తీసుకోవడం మంచిది. నూతన కార్యక్రమాలను ప్రారంభానికి అవరోధాలు కలుగుతాయి.

**వృషభం:**
అన్ని రంగాల వారికీ లాభదాయకంగా ఉంటుంది. ఆర్థికంగా పురోగతి సాధిస్తారు. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట చెందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. వాహనం నడిపే విషయాలలో శ్రద్ధ వహించడం మంచిది. విలువైన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**
వృత్తి ఉద్యోగాలలో అనుకూల పరిస్థితులు ఉంటాయి. గృహనిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు అందుకుంటారు. కోపాన్ని అదుపులో ఉంచుకోవడం మంచిది. బంధు మిత్రులతో చర్చలు అనుకూల ఫలితాన్ని ఇస్తాయి. సన్నిహితుల ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:**
సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది. కుటుంబ సభ్యులతో విందు వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో అదనపు పనిభారం ఉన్నప్పటికీ పూర్తిచేస్తారు. వ్యాపారపరంగా నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. సంతానానికి నూతన విద్యా విషయాలపై ఆసక్తి పెరుగుతుంది.

**సింహం:**
నిరుద్యోగులకు అనుకూలత వాతావరణం ఉంటుంది. స్నేహితుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి పురోగమిస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు ఉన్నత పదవులు లభిస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయాలలో శుభవార్తలు అందుతాయి.

**కన్య:**
దీర్ఘకాలిక రుణాలు తీర్చి మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొంటారు. నూతన వ్యాపార ప్రారంభానికి శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

## తుల

సన్నిహితులతో చాలా కాలంగా ఉన్న వివాదాలను పరిష్కారమౌతాయి. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వృత్తి వ్యాపార వ్యవహారాలలో ఆకస్మిక నిర్ణయాలు తీసుకుంటారు. దూర ప్రయాణాలు వాయిదా పడుతాయి. ఆరోగ్య విషయాలలో చిన్నపాటి ఇబ్బందులు కలుగుతాయి.

## వృశ్చికం:

ధన సంబంధ వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. సమాజంలో ప్రముఖుల నుండి ఊహించని ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలలో వాహనాలు నడిపి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వృత్తి ఉద్యోగాలలో అధికారులు అనుగ్రహం వలన ఉన్నత పదవులు లభిస్తాయి.

## ధనస్సు:

దూరప్రాంత బంధుమిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. గృహమున వినోదాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తివ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి. సంతానం విద్యా విషయాలు సంతృప్తినిస్తాయి. ఉద్యోగాలలో జీత భత్యాల విషయంలో శుభవార్తలు అందుతాయి.

## మకరం:

ధన పరంగా ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాలను కొంత వరకు తీర్చి ఊరట చెందుతారు. దూరప్రాంత బంధు మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వృత్తి వ్యాపారాలలో నూతన పెట్టుబడులు లభిస్తాయి. సంతాన విద్యా ఉద్యోగ విషయంలో శుభవార్తలు అందుకుంటారు.

## కుంభం:

చేపట్టిన పనులు జాప్యం జరిగినా సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రులతో కొన్ని విషయాలలో విభేదాలుంటాయి. ఆరోగ్య విషయాలలో అప్రమత్తంగా వ్యవహరించాలి. గృహమున వివాహాది శుభకార్య ప్రస్తావన వస్తుంది. విలువైన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. దైవ చింతన పెరుగుతుంది.

## మీనం:

వృత్తి ఉద్యోగాలలో అనుకూలత పెరుగుతుంది. పాత మిత్రులతో విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. బయట కొన్ని సంఘటనలు ఆశ్చర్యం కలిగిస్తాయి. శుభకార్యాలకు ధనవ్యయం చేస్తారు. ఆర్థిక పరిస్థితి లాభసాటిగా ఉంటుంది. చిన్న తరహా పరిశ్రమలకు నూతన అవకాశములు లభిస్తాయి.

© 2025 Bharath Samachar 